## ఎమ్మార్పీఎస్ కోసం శ్రమించే నాయకుని కోల్పోయాం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఎంఆర్పీఎస్ సంఘ అభివృద్ధితోపాటు జాతీ కోసం అహర్నిశలు ఎంఆర్పీఎస్ నాయకుడు కొల్లి సూర్యారావు చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. పుల్లేటికుర్రులో సూర్యారావు సంతాప సభ ఆకుమర్తి ఆశీర్వాదం అధ్యక్షతన శనివారం జరిగింది. సూర్యారావు చిత్రపటం వద్ద నివాళ్లర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు. గంపల సత్యప్రసాద్, ఉందుర్తి నాగబాబు, యార్లగడ్డ రవీంద్ర, ఉందుర్తి ఆనందబాబు, చుట్టుగుళ్ల నీలకంఠం, చేట్ల రామారావు, యార్లగడ్డ సత్తిబాబు, ఆకుమర్తి రమేష్ తదితరులు సంతాపం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.

## 'తాజా' నూతన కమిటి ఎన్నిక - అధ్యక్షులుగా పళ్ళ బాబ్జీ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ది అంబాజీపేట జర్నలిస్ట్స్ అసోసియేషన్ (తాజా) అధ్యక్షునిగా పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబాజీపేటలో తాజా ప్రెస్ క్లబ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జిత్తుక రాంప్రసాద్, గౌరవ అధ్యక్షునిగా మద్దింశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా ఇసుకపూడి ప్రపుల్కుమార్, ఉపాధ్యక్షులుగా కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు, జల్లి విక్టర్ కుమార్, సహాయ కార్యదర్శిగా దంగేటి సోమేష్, సహాయ కోశాధికారిగా పేపకాయల రాజు, సభ్యులుగా మాలే వెంకట దుర్గాప్రసాద్, మహిపాల నాగరాజు, గోసంగి శ్రీనివాస్, ముఖ్య సలహాదారునిగా సీఎన్.మూర్తిలు ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీ రెండేళ్లపాటు పదవిలో కొనసాగుతారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# యువత స్పష్టమైన లక్ష్యం కలిగి ఉండాలి

**– కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మోడరన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం విజయ్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అధితిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యువత స్పష్టమైన లక్ష్యం కలిగి ఉండాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని స్పష్టం చేసారు. విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ కలుగజేసే ఆశయంతో మోడరన్ విద్యాసంస్థలను నిర్వహిస్తున్న జి.వి.రావు ఆదర్శప్రాయుడని అభినందించారు. అలాగే రామచంద్రపురం మునిసిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు మరో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మెరిట్ విద్యార్థులకు కమిషనర్ ప్రోత్సాహక బహుమతులు అందజేసారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ... గురువు సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపం అని, అలాగే తల్లిదండ్రులు దైవ సమానులు అని విద్యార్థులకు హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి ర్యాంకర్స్‌గా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి. రావు





కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. అనంతరం జి.వి. రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన అత్యుత్తమ ప్రమాణాలతో అందజేయడానికి మోడరన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కమీషనర్ శ్రీనివాసులకు మోడరన్ ఫౌండేషన్ తరపున ప్రజాహిత పురస్కారం అందజేసారు. ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులతో ఉన్న క్రియేటివ్ స్కిల్స్ పెంపొందించుటకు ఈ కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండ నిర్వహిస్తున్నామని తెలిపారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటవిడుపుగా ఇటువంటి ఫ్రెషర్స్ డే వేడుకలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ అకడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్, మోడరన్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనమహోత్సవానికి అనువైన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో మొక్కలను విరివిగా పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న వనమహోత్సవ కార్యక్రమానికి అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. తొలుత కాకినాడ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, జేఎన్టీయూ గ్రౌండ్, జిల్లా క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అదేవిధంగా కాకినాడ పోర్టు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కాకినాడ పోర్టు ప్రాంతంలో ఏర్పటు చేయనున్న చెక్ పోస్ట్ ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కేవీఎస్జీ మురళీకృష్ణ, రిజిస్ట్రర్ రవీంద్రనాథ్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, కాకినాడ పోర్ట్ అధికారి కె.ధర్మశాస్త్ర, అటవీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి తహసీల్దార్‌గా సీతాపతిరావు బాధ్యతలు స్వీకరణ



**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెదపూడి మండల రెవెన్యూ తహసీల్దార్‌గా పివి.సీతాపతిరావు నియమితులయ్యారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇంచార్జ తహసీల్దార్‌గా సీతపతిరావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగ్లీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇంచార్జ్ తహసీల్దార్ రామ్ కుమార్ నుండి ఆయన భాద్యతలు స్వీకరించారు. గతంలో ఈయన పెదపూడి సీనియర్ అసిస్టెంట్ గా, డిప్యూటీ తహసీల్దార్ గా, ఇంఛార్జ తహసీల్దార్‌గా పని చేయడం జరిగింది. కోటనందూరు డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసిన ఆయన తిరిగి ప్రస్తుతం పెదపూడి తహసీల్దార్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్ సీతాపతి ని డిప్యూటీ తహసీల్దార్ రామకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రివేణి, విఆర్వోలు రమేష్, అంజి బాబు, వి ఆర్ ఎ సత్తిబాబు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీతాపతి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను త్వరితగతినా అందేలా కృషి చేస్తనన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని తహసీల్దార్ కోరారు.

## వినూత్న ఆలోచనలతో నూతన వ్యాపార అంశాలపై దృష్టి సారించాలి





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో లభ్యమవుతున్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం సహాయక సంఘాలు వినూత్న ఆలోచనలతో నూతన వ్యాపార అంశాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. కాకినాడ జీజీహెచ్ కు ఎదురుగా ఉన్న ప్రగతి భవన్ ను ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సమాఖ్య సమావేశ మందిరాన్ని శనివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.శ్రీరమణి, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ ఐ.కాంచనతో కలిసి రిబన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాలు, అభిరుచులు దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా నిలదక్కునేందుకు నూతన ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి అంశాలపై మహిళలు అవగాహన పెంపొందించుకొని అభివృద్ధి పథంలో పైనించాలన్నారు. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, జిల్లా సమాఖ్య సభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డీపీఎంలు, ఏపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల అదనపు కమిషనర్‌గా జి.రామకృష్ణ రాజు యాదవ్ బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పోర్టు కస్టమ్స్ పరిధికి సంబంధించి కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల అదనపు కమిషనర్‌గా జి.రామకృష్ణ రాజు యాదవ్, ఐ.ఆర్.ఎస్. శనివారం ఉదయం పోర్టు ఏరియాలో కల కష్టమ్ హౌస్ నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. రామకృష్ణ రాజు యాదవ్ 2011వ సంవత్సరం ఐ.ఆర్.ఎస్. బ్యాచ్‌కు చెందినవారు. రామకృష్ణ రాజు యాదవ్ గుంటూరు కేంద్ర పరోక్ష పన్నుల కమిషనరేట్ నుండి బదిలీపై వచ్చారు. కస్టమ్ హౌస్ నందు అధికారులు మరియు సిబ్బంది వారికి సాదరంగా స్వాగతం పలికారు.

## గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించిన వాడపల్లి





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లు తున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో తెలుగు రాష్ట్రాలనుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం తదితర కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలి

**– కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన శైలిని ఆచరించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణము నందు కార్మికశాఖ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అనారోగ్యాల బారినపడినవారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని అనారోగ్య పరిస్థితులను చక్కదిద్దుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు, చిన్నారులకు సంబంధించి గుండె జబ్బులు, రక్తపోటు, డయాబెటిస్, రక్తహీనత, ఎముకల వ్యాధిగ్రస్తులు తదితర వైద్య చికిత్సలు నిర్వహించుకుని వైద్యులు సూచించిన ఔషధాలను ఉచితంగా పొంది సక్రమంగా వాడుతూ ఆరోగ్యకరమైన మెరుగైన జీవనాన్నిపొందాలన్నారు. చిన్నారులలో గుండె జబ్బుల పై స్క్రీనింగ్ నిర్వహించి ఔషధాలు ఉచితంగా అందించడం జరిగిందని వీరికి శాశ్వత ప్రాతిపదికన చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాల వైద్య నిపుణులు, సాధారణ వైద్యులు నర్సులు ఉద్యోగులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌కు కంచాలు, గ్లాస్‌లు, ఫ్యాన్ పంపిణీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, చినబ్రహ్మదేవం గ్రామంలో 1వ నెంబర్ అంగన్‌వాడీ సెంటర్‌లో తెలుగుదేశం నాయకులు కంచుమర్తి కాటంరాజు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలో ఉన్న చిన్నారులకు భోజనం చేయడానికి కంచాలు, గ్లాస్‌లు, చాపలు, క్లాస్‌రూమ్‌కు ఫ్యాన్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చవ్వాకుల బాలనాగు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్త రాయి శ్యామల, ఆయా బత్రెడ్డి అమ్మజీ, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఖండవల్లిలో మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామంలో ఆగస్టు 10వ తేదీ శనివారం ఉదయం గం 9.22 నిమిషాలకు శ్రీ మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం కన్నులు పండుగగా జరిగింది. అత్యద్భుత వాస్తు నిర్మాణ శైలిలో నిర్మించిన ఈ మహాగణపతి ఆలయ నిర్మాణ దాతలు భూపతి రాజు వెంకట సత్యనారాయణ రాజు శ్రీరామరాజు దంపతు లు గత నాలుగు రోజుల నుండి శ్రీ మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి అనుబంధంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మూషిక ద్వారపాలకులు, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ మహత్తర కార్యక్రమాల్లో భాగంగా గత నాలుగు రోజులుగా ఆలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్చారణతో అనేక హోమాలు జరుగుతున్నాయి. ఈ మహత్తర పూజా కార్యక్రమాల్లో భూపతి రాజు వెంకట సత్యనారాయణ రాజు– శ్రీమతి హిమబిందు, భూపతిరాజు శ్రీరామరాజు– శ్రీమతి సత్యమాధవి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం వేదమంత్రోచ్చరణలు మంగళ వాయిద్యాలు భారీ బాణసంచా ప్రదర్శనలు మధ్య జరిగిన ఈ మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు అనంతరం భారీ ఎత్తున అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఖండవల్లి మరియు పరిసర గ్రామాల నుండి సుమారు పదివేల మంది ప్రజలు ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారని కార్యక్రమం నిర్వాహకులు తెలియజేశారు.

## ఆత్రేయపురంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ 51వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్యమ నాయకులైన అప్పారి వెంకటస్వామి, చెన్నుపాటి లక్ష్మయ్య, వత్సవాయి సూర్యనారాయణ రాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శ ఎస్.జ్యోతిబసు పతాకావిష్కరణ చేశారు. 50 సంవత్సరాల కాలంలో యుటిఎఫ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ప్రసాద్, టి.రామకృష్ణ, సి.హెచ్. సుధాకర్ బాబు, డిడి లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు దుర్గ, వాసుకి, శ్యామ్, కడలి ప్రసాద్, కొండేపూడి ప్రసాద్, కారింకి ప్రసాద్ మోహన్ రావు, కారింకి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.97 లక్షలు శృంగార వల్లభుడి ఆదాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,08,640/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.55,023/-లు, కేశఖండన ద్వారా రూ.9,840/-, తులాభారం ద్వారా రూ.700/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.23,475/- మొత్తం రూ.2,97,678/-లు స్వామి వారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధ్వానంగా కాకవాడ - కొయ్యలగూడెం రహదారి

**– పూర్తికాని రోడ్డుపై ప్రజల రాకపోకలకు ఇబ్బందులు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతంలో అనేక రోడ్లు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, రంపచోడవరం మండల టిడిపి అధ్యక్షులు కారం సురేష్ బాబు పేర్కొన్నారు. ప్రారంభోత్సవాలు మినహా కొన్ని రహదారులు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. రంపచోడవరం మండలంలో కాకవాడ నుండి కొయ్యలగూడెం రహదారి పూర్తి చేయకుండా. గిరిజన ప్రజల ప్రాణాలతో సంబంధిత అధికారులు చలగాటం ఆడుతున్నారని వారు ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం మండలంలో వేములకొండ, ఆకూరు పంచాయతీల పరిధిలో వివిధ గిరిజన గ్రామాలు మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, రంపచోడవరం మండల టిడిపి అధ్యక్షులు కారం సురేష్ బాబు సందర్శించడం జరిగింది. అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మారుమూల ప్రాంతం కాకవాడ నుండి కొయ్యలగూడెం వరకు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తికాని రోడ్డు రాళ్ళు లేచిపోయి గుంతలుగా ఏర్పడి మెటల్ పైకి వచ్చి ప్రమాదకరంగా మారాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో అధ్వాన పరిస్థితుల్లో రోడ్లు ఉన్నాయని తెలిపారు. రహదారులు నిర్మాణం విషయంలో అధికారులు లోపమా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా తేల్చాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్వరగా రహదారులు నిర్మాణం పూర్తి చేసి గిరిజన ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు కారం సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సై మౌనికను మర్యాదపూర్వకంగా కలిసిన యునైటెడ్ హ్యుమన్ రైట్స్ సభ్యులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎస్సై మౌనికను శనివారం కాకినాడ జిల్లా యునైటెడ్ హ్యుమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తరపున జిల్లా అధ్యక్షులు ధరణికోట మురళి ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు అనుపోజు వీరబాబు, సూరి శివకుమార్, గడిగట్ల సతీష్, మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాల గురించి ఎస్సై మౌనికకు వివరించడం జరిగింది.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
ఆదివారం, 11 ఆగస్టు 2024


## ఎలుకల బుట్టలు వేసుకుని బతికే వారే నేటి విద్యా కమిటీ మెంబర్లు



పెరవలి, మేజర్ న్యూస్ : ఎలుక బట్టలు వేసుకునే సంచార జాతులకు చెందిన వారు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో విద్యా కమిటీ నెంబర్లుగా ఎన్నికవ్వటం సంచలనం సృష్టించింది. ఇటీవలే కూటమి ప్రభుత్వం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు హనుమంతు సుబ్రహ్మణ్యం ఎలుక బట్టలు వేసుకునే సంచార జాతుల వారి వద్దకు వెళ్లి వారి పిల్లలను బడిలో చేర్చవలసిందిగా కోరారు.పిల్లలు చదువుకుంటే వారి భవిష్యత్తు గురించి వారికి కలిగే ప్రయోజనాలు గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలను పాఠశాలలో చేర్పించారు. కానూరు అగ్రహారం గ్రామంలో గల నెం1 పాఠశాలలో మొత్తం 26 మంది పిల్లలు చదువుతుంటే వారిలో వీరి పిల్లలే 6 గురు ఉన్నారు. ఆగస్టు 8వ తేదీ గురువారం జరిగిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నిక లో ఈ పిల్లల తల్లిదండ్రులు విద్యా కమిటీమెంబర్లుగా ఎన్నికవ్వడం తో వారి ఆనందానికి హద్దులే లేవు. నూతన విద్యా కమిటీ నెంబర్లుగా ఎన్నికైన వారు వారు ఆగస్టు 8వ తేదీ గురువారం కానూరు అగ్రహారం గ్రామానికి సిమెంట్ రోడ్డు శంకుస్థాపన నిమిత్తం వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ ను బొకే సాలువల తో సన్మానించి వారి ఆనందాన్ని మంత్రితో గ్రామస్తులతో కలిసి పంచుకున్నారు.

## శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న ఎస్పి మౌనిక



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం పెద్దాపురం ఎస్పి వి.మౌనిక దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు ఆమెకు స్వాగతం పలికారు. దీనిలో భాగంగా అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో ఎస్పి మౌనిక పాల్గొని అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మత్తాల రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెవిన్యూ, పోలీసు, ఆర్ఎంసీ ఫ్రెండ్లి క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్

**- మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయి**
**- మంత్రి కందుల దుర్గేష్**





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** యువతలో క్రమశిక్షణ మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయని, అదే విధంగా ఉద్యోగుల్లో ఒత్తిడిని జయించే విధంగా క్రీడలు దోహదం చేస్తాయని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో రెవెన్యూ, పోలీస్, పురపాలక శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ యువత నిర్మాణాత్మకమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ క్రమశిక్షణతో జీవితాన్ని ఆచరణ సాధ్యమయ్యేలా మలుచుకోవాలన్నారు. బాలాజీ వారి సహచర మిత్రులు మంచి టోర్నమెంట్ ను పెట్టినందుకు వారిని అభినందిస్తున్నానన్నారు.

టోర్నమెంట్ నిర్వహణకు కార్పొరేట్, గవర్నమెంట్ సెక్టార్ పనిచేస్తున్న ఉద్యోగులు ఈ టోర్నమెంట్ నిర్వహణ ఖచ్చితమైన ప్రణాళికతోనే సాధ్యమైం దన్నారు. తొలి నుంచి కవులకు కళాకారులతో పాటు క్రీడాకారులకు కూడా రాజమహేంద్రవరం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందన్నారు. ఇక్కడి నుంచి అనేకమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు పోలీసు శాఖ కూడా ముందుకు రావడం ముదావహం అన్నారు. యువత శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఆ దిశగా సాగుతున్న ఈ టోర్నమెంట్ కు నా వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో స్టేడియం ఏర్పాటు చేయాలని మిత్రులు కోరడం జరిగిందన్నారు. దిశగా రాజమహేంద్రవరంలో 2027 పుష్కరాలు నాటికి రాజమహేంద్రవరంలో క్రీడ మైదానం ఏర్పాటుకు తనతో పాటు స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో బృహత్తర కార్యాచరణతో ప్రణాళికతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో చర్చించి ముందుకు వెళ్తామన్నారు. ఆధ్యాత్మిక పరమైన టూరిజమే కాకుండా ఈకో టూరిజం, పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక రంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరలో అమలు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ బ్యాటింగ్ చేస్తూ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.చెంచి రెడ్డి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. నిత్యం వత్తిడిలో గడిపే ఉద్యోగులకి ఇటువంటి పోటీలు నిర్వహించాలని నిర్ణయించిన కలెక్టర్, ఎస్పి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ఆయా శాఖల అధికారులు సిబ్బందికి యువ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్డుదారులందరికీ రేషన్ అందించాలి

**- తహశీల్దారు వెంకటేశ్వరి**



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అర్హులైన కార్డుదారులందరికీ రేషన్ పూర్తి స్థాయిలో సక్రమంగా అందించాలని తహసీల్దార్ జె.వెంకటేశ్వరి అన్నారు. మాచవరంలో ఎండీయూ వాహనం ద్వారా పంపిణీ జరుగుతున్న రేషనన్‌ను శనివారం తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వరి మాట్లాడుతూ ఇళ్ల వద్దకు వచ్చిన ఎండీయూ వాహనాల నుండి బియ్యం తీసుకోవాలన్నారు.సాంకేతిక లోపాలు తలెత్తినా వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ ఎండీ. ఇబ్రహీం, వీఆర్వో రమేష్‌లు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన బస్

**- ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు**



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యంగా, అతి వేగంగా నడిపిన కారణంగా ఆర్టీసీ బస్ అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో శనివారం ఉదయం ఓ ఆటోను బలంగా ఢీ కొట్టడంతో ఎనిమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లవరం మండలం నుండి 10 మంది మహిళలు పాసింజర్ ఆటోలో ముంగండ వద్ద రొయ్యల ప్యాక్టరి పని నిమిత్తం వస్తున్నారు. అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్‌కు వచ్చే సరికి రావులపాలెం నుండి వయా స్త్రీల ఆస్పత్రి మీదుగా అమలాపురం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్ నిర్లక్ష్యంగాను, అతివేంగా దూసుకురాడంతో ఆటోను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బెండమూరలంకకు చెందిన బొంతు లక్ష్మిరాధిక, మట్టపర్తి వరలక్ష్మి, వాసర్ల పద్మ, బొంతు దుర్గ, గోడితిప్పకు చెందిన కొల్లి లక్ష్మి, సరేళ్ల అనంతలక్ష్మి, బొంతు సత్యవతి, పిల్లా దేవి, సరెళ్ల దేవి, దేవగుప్తంకు చెందిన ఆటో డ్రైవర్ యు. నాగరాజులకు తీవ్రగాయాలయ్యాయి. ఒక మహిళ స్వల్ప గాయాలతో బయటపడింది. దాంతో క్షతగాత్రులను 108లో అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

## ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట, మెహర్ కంప్లెక్ కూడలి వద్ద యూటీఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా యూటీఎఫ్ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా నాయకులు గిరిధర్ గోపాల్ రావు ఆద్వర్యంలో జరిగింది. సామర్లకోట గౌరవ అధ్యక్షులు రామారెడ్డి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ సామర్లకోట టౌన్ అధ్యక్షులు శ్రీనివాసు, కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, రూరల్ అధ్యక్షులు ఎంబిఎన్ దేవీ, ఉమామహేశ్వరరావు, రాజా, కంటిపూడి బలరాం మూర్తి,సాయిబాబు కాశి, సైపుల్లా తదితర కార్య కర్తలు పాల్గుని విజయవంతం చేశారు.

# గ్రామదేవత విగ్రహ ప్రతిష్ట



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, రామవరం గ్రామంలో గ్రామదేవత బాపనమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట శనివారం ఘనంగా నిర్వహించారు. సబ్బెళ్ళ సురేష్ రెడ్డి జ్ఞాపకార్థం అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, గ్రామ ఉపసర్పంచ్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డిచే నూతనంగా నిర్మించిన బాపనమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకగా జరిగింది. వేద పండితులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, అనపర్తి జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి,పొలమూరు ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాపనమ్మ తల్లి దర్శించుకున్నారు.

## ఏలేశ్వరం తాసిల్దార్‌గా ఆర్.వెంకటేశ్వర్లు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండల తాసిల్దార్‌గా ఆర్.వెంకటేశ్వరరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గొల్లప్రోలు నుంచి బదిలీపై ఏలేశ్వరం విచ్చేశారు. వెంకటేశ్వరరావు గతంలో ఏలేశ్వరం మండల కార్యాలయంలో సూపరిండెంట్‌గా పనిచేశారు. నేడు పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి ఆర్ వి ని స్వాగతించారు.

## సామాజిక సహజకవి వెంకట్ పొలమూరికి ఇండియన్ ఐకాన్ వారి జాతీయ పురస్కారం



అంబాజీపేట, మేజర్ న్యూస్ : సామాజిక సహజకవిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకట్ పొలమూరికి ఇండియన్ ఐకాన్ వారి జాతీయ పురస్కారం అందుకున్నారు.స్థానిక జయంతి నగర్‌కు చెందిన సామాజిక సహజకవి వెంకట్ పొలమూరికు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఐకాన్ వారి జాతీయ పురస్కారం లభించింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం రాజమహేంద్రవరంలో పిలంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ, టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖామత్యులు కందుల దుర్గేష్ మరియు కొల్లు రవీంద్ర మైనింగ్, గనుల శాఖామాత్యులు చేతుల మీదుగా అందుకొన్నారు. వెంకట్ పొలమూరి గత కొంత కాలంగా సమాజంలో జరుగుతున్న అనేక అంశాలపై తన కవితలతో, రచనలతో అలరిస్తున్నారు. ఆలోచింపజేస్తున్నారు. సామాజిక సహజకవిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకట్ పొలమూరి కి అవార్డు రావడం పట్ల అభిమానులు, పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి త్రినాథ రెడ్డి**
**- అందరూ సేవా భావంతో పని చేయాలి -త్రినాధ్ రెడ్డి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, కొప్పవరం గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కర్రి విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొవ్వూరి దుర్గా గోపాల రామారెడ్డి, కార్యదర్శిగా పోతంశెట్టి ఆదిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా కర్రి దేవి ప్రసాద్ రెడ్డి, కోశాధికారిగా పడాల వీర రాఘవరెడ్డి, వివిధ విభాగాల సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా యోగివేమన చిత్రపటానికి పుష్పమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి సత్తివీరెడ్డి నూతన కార్యవర్గం చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా త్రినాధ్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి సేవా భావంతో పని పనిచేయాలని, మానవసేవే మాధవ సేవ అని అన్నారు. కోస్తాంధ్ర రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించి, రక్తమును సేకరించి ఆపదలో ఉన్న వారికి అందించాలని అన్నారు. యువజన విభాగం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాడి రామచంద్రారెడ్డి, చింతా గోపికృష్ణారెడ్డి, సత్తి సూరారెడ్డి బ్రదర్స్, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లిడి అమ్మిరెడ్డి, తేతల నారాయణరెడ్డి, వివిధ రంగాల చెందిన రెడ్డి ప్రముఖులు పాల్గొన్నారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ప్రముఖులు అభినందించారు.

# గడపగడపకు దంత వైద్య సేవలు



అనపర్తి, మేజర్ న్యూస్ : మండలంలోని, అనపర్తి గ్రామంలో గడపగడపకు ఉచిత దంత వైద్య సేవలు కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ నాయకులు తమలం పూడి సుధాకర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరిక మేరకు రాజమండ్రి, రాజానగరం జిఎస్ఎల్ హాస్పిటల్ వారు వరల్డ్ హెల్త్ ఆర్గనైజషన్ వారి సూచనలతో సుమారు 40 మంది దంత వైద్యులు అనపర్తి మండలం లోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి స్వయంగా వచ్చి అందరిని పరీక్షించి ఎవరికి ఏ విధమైన సేవలు అవసరమో నమోదు చేసుకుని, ఆ సేవలకు అవసరమైన వైద్యాన్ని, అవసరమైన పరికరాలను అందించడం జరుగుతుందని అన్నారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం అనపర్తి మండలంలో జరుగుతుందని అనపర్తి మండల ప్రజలు ఎవరు మంది ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు ఈ దంత వైద్య సేవలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి ఆర్గనైజింగ్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. మండలంలో దంత సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఎంత ఖర్చైన ఉచితంగానే నాణ్యమైన, ప్రైవేట్ వైద్యానికి ఏ మాత్రం తీసుకోకుండా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఇంతటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకరం చుట్టిన స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి వారికి, జిఎస్ఎల్ యాజమాన్యం వారికి అనపర్తి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ సందర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కుక్కలకు వాటికి రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక క్వారీ రోడ్ లో ఉన్నటువంటి అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను స్థానిక నాయకులు అధికారులతో ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించి అక్కడున్నటువంటి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కుక్కల యొక్క భద్రతపై మరియు వాటికి రాబిస్ వ్యాధి సోకకుండా ఇంజక్షన్ చేయించి అక్కడ ఉన్నటువంటి బి.అరుణ, వెటర్నరీ సర్జన్( వీధి కుక్కల పెంపకం ) వారితో మాట్లాడి అక్కడ ఉన్నటువంటి కుక్కలకు వారానికి మూడు రోజులు ఫ్యాసినేషన్, రెండు రోజులు సర్జరీ అలాగే ప్రతి వారంలో శుక్ర, శనివారంలో యాంటీ రాబిస్ ఇంజక్షన్ 50 వార్డుల్లో జరుగుతుందని తెలియజేశారు. అలాగే అక్కడ రోజుకు 20 కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో సంరక్షించి కావలసినటువంటి చికిత్సను అందించి ఆ కుక్కల్ని ఎక్కడి నుంచి తెచ్చారు అక్కడే వదిలి వేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఏ. వినూత్న, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, బి. అరుణ, వెటర్నరీ సర్జన్, వి. గోపికాంత్, యానిమల్ వెల్ఫేర్ రిప్రజెంటేటివ్, యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా మరియు ఎక్స్ ఏ పీ సీ ఎ మెంబర్స్ హాజరైనారు.

## ఘనంగా సిరిపితల్లి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



గొల్లప్రోలు మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణ పరిధి రంగప్ప చెరువు వీధిలో కొలువైయున్న సిరిపితల్లి అమ్మవారి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఉదయం నుండి రాత్రి వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిరిపితల్లి అమ్మవారి ఆలయంలో వేకువజాము నుండి అనిశెట్టి సూరన్న కుటుంబీకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పండితులు భక్తులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాల అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఉదయం, సాయంత్రం అమ్మవారి గర్భగుడిలో భజన కార్యక్రమాలు చేపట్టి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు నగరంలో పలు ప్రాంతాల నుండి భక్తులు బారులు తీరారు. అలాగే జనసేన పార్టీ నాయకులు పిఠాపురం ఇంచార్జ్ మరి రెడ్డి శ్రీనివాసు, జన సైనికులు శిరిపితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసైనికులు బస్సా చిట్టిబాబు, బలిరెడ్డి గంగా, తలారి శ్రీనివాస్, సీనియర్ జనసేన పార్టీ నాయకుడు మర్రి చిన్న, మామిడాల సూరిబాబు, మాధురి విద్యాలయ అధినేత కదారి నాయుడు తదితర జనసేన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించుకున్నారు.

## సామర్లకోట తహసీల్దార్‌గా కొవ్వూరి చంద్ర శేఖర్ రెడ్డి



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కొవ్వూరి చంద్ర శేఖర్ రెడ్డిని మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు శనివారం కలిసి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాకినాడ కలెక్టరేట్‌లో ల్యాండ్ సూపరిండెంట్‌గా పనిచేయడం జరిగిందని జనవరి నెలలో ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏలూరు కలెక్టరేట్లో ఎలక్షన్ సెక్షన్ సూపర్డెంట్‌గా పనిచేసి ఎన్నికల అనంతరం సొంత జిల్లాకి సామర్లకోటకు సామర్లకోటకు తహసీల్దార్‌గా బదిలీపై రావడం జరిగిందని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

## వినాయక ఆలయంలో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో శ్రావణమాసం సందర్భంగా సంత మార్కెట్లో కొలువైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో దుర్గామాత అమ్మవారికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీలింగాల సీతారామాంజ నేయ ప్రసన్న కుమార్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్‌లో కొలువైన శ్రీ కోదండరామ స్వామి ఆలయం (రామాలయం)లో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యజ్ఞశ్రీసూర్య సాయి కిరణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ఆలయాలలో లలితా సహస్రనామాల పారాయణం, పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో గ్రామ మహిళా భక్తులు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ రంపచోడవరం మండల ప్రఖండ అధ్యక్షులు పింజర్ల నాగవీరభద్రరావు, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పొన్నాడ వెంకటలక్ష్మి, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. శ్రీ రాధా గణేష్ సత్సంగ సభ్యులు, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు, సమరతసేవా ఫౌండేషన్ జిల్లా సంయోజిక్ గుడ్ల అంక శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రంపచోడవరం మండల ప్రఖండ ప్రముఖ్ (ప్రభారి), రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ ధర్మ రక్షణలో భాగంగా గ్రామ హైందవ సోదర సోదరీమణులు చేసే భక్తి కార్యక్రమాలను ప్రశంసిస్తూ కొనియాడారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న చాగంటి దంపతులు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శర్మ, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.